# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 03.03.2025 | 24 క్యారెట్లు 87,780.00 | కిలో వెండి 1,07,698.00 | 34 ℃ | సంపుటి:3 | సంచిక:132

www.vishalabharati.com


# మోదీ మంచోడే..
# కిషన్ రెడ్డి సైంధవుడు
## ఆయనకు ఒళ్లంతా కుళ్లే

- రాష్ట్ర ప్రాజెక్టులకు అడ్డుపడుతున్నడు
- ఏదైనా వస్తే తన ఖాతాలో వేసుకుంటున్నడు
- రాకపోతే రేవంత్ ఏమీ చేయలేదంటున్నడు
- మూసీ, ఆర్ఆర్ఆర్, మెట్రోలకు అడ్డుపడుతున్నది కిషన్ రెడ్డే
- ఆయన కన్నా చిన్నోడు సీఎం అయ్యాడని అసూయ
- తన రహస్య మిత్రుడు కేసీఆర్ దిగిపోయిండని కోపమా..?
- కేసీఆర్ పెట్టిన ఒక్క సంతకం రాష్ట్రానికి యమపాశమైంది
- కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీకి ఇచ్చింది కేసీఆరే
- ఏడాది కాకముందే నన్ను దిగిపోవాలంటున్నరు
- ఈ పాలమూరు బిడ్డపై పగ ఎందుకు..?
- వనపర్తి సభలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



“ రాష్ట్రాభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సైంధవుల్లా అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. మెట్రో విస్తరణ, ట్రిపుల్ ఆర్ సహా రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టుల్ని కిషన్‌రెడ్డి అడ్డుకోవడం లేదా అని ప్రశ్నించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం నాడు సీఎం రేవంత్ వనపర్తి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేసీఆర్‌పై మండిపడ్డారు. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సైంధవ పాత్ర పోషిస్తున్నారని, నిత్యం అసూయతో రగిలిపోతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు అహంకారం ఉంటే.. కిషన్‌రెడ్డికి కుళ్లు ఉందని అన్నారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రానికి నిధులిచ్చి మంచి చేయాలని ప్రధాని మోదీ చూస్తున్నా.. కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని తెలిపారు. తాము కేంద్ర మంత్రుల వద్దకు, ప్రధాన మంత్రి వద్దకు పలుమార్లు వెళ్లి ఏదైనా సాధిస్తే.. కిషన్‌రెడ్డి తానే తెచ్చానంటూ ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శించారు. వస్తే తన ఖాతాలోకి, రాకపోతే రేవంత్‌రెడ్డిఏమీ చేయడంలేదని ఆరోపించడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు. “నేను కష్టపడి మామునూరు ఎయిర్‌పోర్టుకు అనుమతులు తెస్తే.. తానే తెచ్చానని కిషన్‌రెడ్డి చెప్పుకుంటున్నారు. అలా అయితే మూసీ ప్రక్షాళనకు, మెట్రో విస్తరణకు, ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాల పనులకు, పాలమూరురంగారెడ్డికి నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి కేటాయింపులు, సమ్మక్కసారక్క, సీతారామ సాగర్‌లకు నిధులు రాకుండా అడ్డుపడుతున్నది ఆయనేనని భావించాల్సి వస్తుంది’’ అని రేవంత్ అన్నారు. తాను కిషన్‌రెడ్డి ఒక సందర్భంలో కలిసి పనిచేశామని, ఆయన కంటే చిన్నవాడిని, జూనియర్‌ను అయిన తాను

..మిగతా 2 లో

# ఎస్ఎల్‌బీసీ పాపం కేసీఆర్‌దే..

- 10 ఏళ్లు పనులు ఆపడం వల్లే కూలింది
- 8 మంది కార్మికుల ఆచూకీ ఇంకా తెలీదు..?
- ఆపరేషన్‌పూర్తవడానికి 2–3 రోజులు పట్టొచ్చు
- అవసరమైతే రెస్క్యూలో రోబోలను వాడతాం
- ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదు
- విపత్తులో విపక్షాలు రాజకీయం చేయడం తగదు
- సహాయక చర్యలు పరిశీలించిన సీఎం రేవంత్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఎస్ ఎల్‌బీసీ సొరంగం వద్ద కొనసాగుతున్న సహాయక పనులను మంత్రుల బృందంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. రక్షణ చర్యలకు సంబంధించి బృందాలను సీఎం ఆరా తీశారు. సహాయక చర్యలను సీఎంకు రెస్క్యూ టీమ్ అధికారులు వివరించారు. కాసేపు సొరంగ మార్గంలో పనులను పరిశీలించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి బయటకు వచ్చి సంబంధిత అధికారులతో సమావేశం అయ్యారు. సొరంగంలో చేపట్టిన సహాయక చర్యలకు సంబంధించి సీఎం, మంత్రులకు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎలాంటి ప్రాణ నష్టం ఉండకూడదనే ఉద్దేశంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో మనుషులు, మిషిన్లతో పాటు అవసరమైతే రోబోల సాయం తీసుకునే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులను

..మిగతా 2 లో

# నేడు ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

- కరీంనగర్, నల్లగొండలో కౌంటింగ్‌కు ఏర్పాట్లు
- సాయంత్రానికి తేలనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఫలితం
- గ్రాడ్యుయేట్ ఫలితానికి రెండు రోజుల సమయం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాటు పూర్తయ్యాయి. ఈ మేరకు కరీంనగర్, నల్లగొండలలో ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు సోమవారం సాయంత్రం లోగా వెల్లడికానున్నాయి. పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ఫలితం రావడానికి రెండు రోజుల సమయం పట్టే అవకాశముంది. కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటల నుంచి కరీంనగర్ జిల్లాకేంద్రంలోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. దీనికోసం మొత్తం 35 టేబుళ్లు వినియోగించనున్నారు. ఇందులో 21 పట్టభద్రుల ఓట్ల కోసం, 14 టేబుళ్లు ఉపాధ్యాయుల ఓట్లు కోసం కేటాయించారు.

ఒక్కో టేబుల్ వద్ద నలుగురు సిబ్బంది విధులు నిర్వర్తించనుండగా, ఇందులో ఒక మైక్రో అబ్జర్వర్,

..మిగతా 2 లో



## ప్రజలకు 'అడుక్కోవడం' అలవాటయింది

- ప్రతి దానికీ ప్రభుత్వాన్ని అడుగుతున్నారు
- మధ్యప్రదేశ్ మంత్రి ప్రహ్లాద్ పటేల్ వివాదాస్పద వ్యాఖ్యలు

..మిగతా 3 లో

# కొత్తగూడెంలో మరో ఎయిర్‌పోర్ట్

- కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- స్థలం ఇస్తే ఫీజిబిలిటీని పరిశీలిస్తాం
- విమానాశ్రయాలు నిర్మించేది కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రం కాదు
- మిగులు ఉన్న తెలంగాణ.. కాంగ్రెస్ వచ్చాక అప్పులపాలు ఎలా అయ్యింది?
- భూమి ఇస్తే రెండున్నరేళ్లలోనే పూర్తి చేస్తాం
- ఏవియేషన్ హబ్‌గా తెలంగాణ
- హైదరాబాద్ సమీపంలో ఏరో స్పేస్ పరిశ్రమ
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు




..మిగతా 2 లో

# ఉగాదికి గద్దర్ అవార్డులు

- గత పదేళ్లలో సినీ కళాకారులకు సరైన ప్రోత్సాహం లేదు
- నంది పురస్కారాల పంపిణీలోనూ నిర్లక్ష్యం
- ప్రజాప్రభుత్వంలో అందరినీ గౌరవిస్తాం
- నాటకరంగ కళాకారులకూ పురస్కారాలు
- భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం భట్టి



..మిగతా 2 లో




## భారత్ హ్యాట్రిక్

- వరుణ్ పాంచ్ పటాకా
- కివీస్‌ను కుమ్మేసిన భారత్
- 44 పరుగుల తేడాతో విజయం
- రేపు సెమీస్‌లో ఆస్ట్రేలియాతో ఢీ

..మిగతా 3 లో

# కేంద్ర మంత్రి కుమార్తెకు లైంగిక వేధింపులు..!

- శివాలయానికి వెళ్లొస్తుండగా ఘటన
- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన రక్షా ఖడ్సే
- నా కూతురికే రక్షణ లేకపోతే సాధారణ ప్రజల పరిస్థితేంటి
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఒక యువకుడిని అరెస్టు చేసిన పోలీసులు



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** మహారాష్ట్రలోని జల్గావ్‌లో కేంద్ర మంత్రి కుమార్తెపై లైంగిక వేధింపుల కేసు వెలుగులోకి వచ్చింది. ఇక్కడ, సంత్ ముక్తాయ్ యాత్ర సందర్భంగా, కొంతమంది దుండగులు బాలికల గుంపును ఆటపట్టించారు. వారిలో కేంద్ర మంత్రి కుమార్తె కూడా ఉన్నారు. నిందితులైన అబ్బాయిలపై చర్యలు తీసుకోవడానికి కేంద్ర మంత్రి స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్

..మిగతా 3 లో

# రేవంత్‌కు పాలన చేతకావట్లే

- కుర్చీ కాపాడుకోవడానికే ఆయనకు టైం సరిపోతుంది
- బీఆర్ఎస్ నుంచి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లిపోతరు
- మంత్రివర్గ విస్తరణ చేయలేకపోతున్నారు
- కేటీఆర్‌ను అరెస్టు చేసేందుకు భయపడుతున్నరా
- బీసీల గురించి మాట్లాడినందుకే మల్లన్న సస్పెండ్
- కేంద్రం కృషితోనే వరంగల్‌కు ఎయిర్‌పోర్టు
- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో పాలన పడకేసిందని.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలన చేతకావడం లేదని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రఘునందన్‌రావు మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగి 8 రోజులైనా సీఎంకు అక్కడికి వెళ్లే తీరిక లేదని, మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ ఆ శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోతున్నారని.. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఇంకా ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయని, వాటిని నింపేందుకు 14 నెలలుగా దాదాపు 30 సార్లు

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం, 03.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily


## నేడు ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

మొదటి పేజీ తరువాయి :ఒక సూపర్‌వైజర్, ఇద్దరు లెక్కింపు అసిస్టెంట్లు ఉన్నారు. వీరందరికీ శనివారం అధికారులు శిక్షణ ఇచ్చారు. లెక్కింపు కోసం మొత్తం 800 మంది సిబ్బందిని వినియోగించనున్నారు. ఇందులో 20 శాతం రిజర్వ్ సిబ్బందిని నియమించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఎన్నికల అధికారులు మాక్ కౌంటింగ్ చేపట్టారు.

ఈ మాక్ కౌంటింగ్‌లో కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సిబ్బందికిఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు విధానం, నిబంధనలు, మార్గదర్శకాలను వివరించారు. గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో 3.55 లక్షల ఓట్లు, టీచర్ నియోజకవర్గంలో 27,088 ఓట్లు ఉన్నాయి. ఈ క్రమంలో టీచర్ల లెక్కింపు సాయంత్రానికి వెలువడే అవకాశాలు ఉండగా.. గ్రాడ్యుయేట్ మాత్రం మరునాటికి పూర్తయ్యే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. గ్రాడ్యుయేట్ స్థానంలో 56 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, టీచర్ ఎమ్మెల్సీ బరిలో 15 మంది తలపడుతున్నారు.

# రేవంత్‌కు పాలన చేతకావట్లే

మొదటి పేజీ తరువాయి



ఢిల్లీకి వెళ్లొచ్చినా సీఎంకు అనుమతి రావడం లేదని ఎద్దేవా చేశారు. ఇక బీసీ హక్కుల కోసం కొట్లాడితే ఒక ఎమ్మెల్సీనే బయటకు పంపే దుస్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు. కిషన్‌రెడ్డిపై సీఎం అనేక ఆరోపణలు చేస్తున్నారని, ఆయన కేంద్ర మంత్రిగా ఉండి రాష్ట్రానికి నాలుగు ప్రాజెక్టులు, పైసలు తెచ్చారని రఘునందన్ తెలిపారు.

**10 మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోతరు..**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన 10 మంది గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లిపోతారని రఘునందన్ రావు అన్నారు. మంత్రులు తన మాట వినడం లేదని స్వయంగా సీఎం రేవంతే చెప్పారన్నారు. బీసీల గురించి మాట్లాడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారని అన్నారు. మామునూర్ ఎయిర్ పోర్టుతో కాంగ్రెస్‌కు సంబంధమే లేదని.. ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వ కృషితోనే వరంగల్ ఎయిర్ పోర్టు వచ్చిందని తెలిపారు. సీఎం రేవంత్ కు అసలు పరిపాలన పట్టుందా..? సీఎం కుర్చీ కాపాడుకోవడానికి ఆయనకు ఢిల్లీ టూర్లే సరిపోతున్నాయని ఎద్దేవా చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి.. సీఎం రేవంత్ రెడ్డికి అసలు పోలికే లేదని.. నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన వ్యక్తి కిషన్ రెడ్డి.. పదవుల కోసం తిట్టిన పార్టీలోనే చేరిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని సెటైర్ వేశారు. సీఎం రేవంత్ పాలన నీరో చక్రవర్తిలా ఉందని మండిపడ్డారు. వాటా ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తోందన్నారు. త్రిభాష సిద్ధాంతం వద్దని రేవంత్ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేటీఆర్ అంటే భయమా..?**

కేటీఆర్ ను రేవంత్ రెడ్డి టచ్ కూడా చేయడం లేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏసీబీ ఆఫీస్ ముందు కేటీఆర్ సవాలు విసిరి వెళ్ళాడు... కేటీఆర్ ను మీరే అరెస్ట్ చేయలేక పోతున్నారని చురకలు అంటించారు. రేవంత్ రెడ్డి నిన్ను అరెస్ట్ చేసింది ఏసీబీ కాదా.. ఇప్పుడు ఎందుకు నీ కింద పని చేసే ఏసీబీ కేటీఆర్ ను అరెస్ట్ చేయడం లేదు. భయపడుతున్నవా.. అంటూ చురకలు అంటించారు.

# కొత్తగూడెంలో మరో ఎయిర్‌పోర్ట్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



తెలంగాణలో ఇప్పటివరకు హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు మాత్రమే ఉంది. అయితే ప్రస్తుతం రాష్ట్రానికి కొత్త ఎయిర్ పోర్టులు వస్తున్నాయి. ఇప్పటికే వరంగల్‌లో మామూనూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మామూనూరు ఎయిర్ పోర్టుకు అనుమతి ఇచ్చిన రెండు రోజులకే.. మరో గుడ్ న్యూస్ చెప్పారు కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఆదివారం హైదరాబాద్ కవాడీగూడలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని విమానయాన రంగంలో విప్లవాత్మమైన మార్పులు తీసుకొచ్చారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. తెలంగాణలోని వరంగల్ ఎయిర్ పోర్టుకు అనుమతులు ఇవ్వటం ఎంతో సంతోషంగా ఉందని రామ్మోహన్ నాయుడు చెప్పుకొచ్చారు. వరంగల్ విమానాశ్రయం అనేది ప్రజల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు తన హయాంలో క్లియరెన్స్ రావడం ఎంతో సంతోషనిచ్చిందని చెప్పుకొచ్చారు. అయితే.. గతంలోనే వరంగల్‌లో ఎయిర్‌పోర్టు ఉండేదని.. అది ఆసియాలోనే అతి పెద్దదని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. 1981 వరకూ వరంగల్ ఎయిర్ పోర్టులో కార్యకలాపాలు సాగాయని వివరించారు. మోదీ ప్రధాని కాక ముందు దేశంలో 79 ఎయిర్ పోర్టులు ఉండేవని.. ఇప్పుడు వాటి సంఖ్య 150కి పెరిగాయని పేర్కొన్నారు. చిన్న చిన్న నగరాల్లోనూ ఎయిర్‌పోర్టులను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయం విషయంలో కొంత ఆలస్యం జరిగిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు. మామునూరు ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ విషయంలో చాలా సమస్యలు తలెత్తాయని చెప్పుకొచ్చారు. విమానాశ్రయానికి 2800 మీటర్ల రన్ వే కావాల్సి ఉంటుందని.. ఇందుకోసం 280 ఎకరాలు అదనంగా భూసేరకరణ చేయాల్సి ఉంటుందని.. ఇందుకోసం కేంద్రం నుంచి ప్రతిపాదనలు పంపించినట్టు తెలిపారు. అయితే.. ఈ ప్రతిపాదనలకు గత ప్రభుత్వం సహకరించలేదని.. అందువల్ల మామునూరు విమానాశ్రయానికి అనుమతి ఆలస్యమైందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎన్వోసీ కావాల్సి వచ్చిందని.. అది ఇప్పుడు తీసుకుని మామూనూరు విమానాశ్రయానికి క్లియరెన్స్ ఇచ్చామని రామ్మోహన్ నాయుడు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం త్వరగా భూసేకరణ పూర్తి చేస్తే విమానాశ్రయ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించనున్నట్టు తెలిపారు.

**కొత్తగూడెంలో ఫిజిబులిటీ పరిశీలన..**

భద్రాద్రి కొత్తగూడెం విమానాశ్రయం గురించి రామ్మోహన్ నాయుడు ఆసక్తిర వ్యాఖ్యలు చేశారు. భద్రాద్రి కొత్తగూడె విమానాశ్రయం కోసం స్థలం కావాలని ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని తెలిపారు. గతంలో సూచించిన స్థలం ఫీజిబులిటీగా లేదని.. మరోచోట స్థలం కావాలని ప్రతిపాదించినట్లుగా రామ్మోహన్ నాయుడు వివరించారు. కొత్త స్థలం ఇస్తే ఫీజిబులిటీని పరిశీలిస్తామన్నారు. రిపోర్టు సానుకూలంగా వస్తే.. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

**రాజకీయం చేయొద్దు..**

విమానాశ్రయాలను నిర్మించేది ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం భూ సేకరణ మాత్రమే చేస్తుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు చెప్పారు. ఈ విషయంలోసీఎం రేవంత్‌రెడ్డి కన్ఫ్యూజన్‌లో ఉన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ప్రాజెక్టును రాజకీయం చేయొద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడం వల్లే మామునూరు విమానాశ్రయం ఆలస్యమైందని రామ్మోహన్ ఆరోపించారు. 'మామునూరు ఎయిర్‌పోర్టును ఎవరు తీసుకొచ్చారో ప్రజలకు తెలుసు. అందుకే దీన్ని వారికే వదిలేద్దాం' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ.. అప్పులపాలు ఎలా అయ్యిందో సీఎం రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. 'ప్రజలకు ఇచ్చిన హామీలను ముందు అమలు చేయండి. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. మేం మాట ఇచ్చాం. అందుకు అనుగుణంగా వరంగల్ ఎయిర్‌పోర్టును ఇస్తున్నాం. దానికి ఎంత తొందరగా భూసేకరణ చేస్తారో చూద్దాం' అని రామ్మోహన్ అన్నారు. మామునూరు విమానాశ్రయాన్ని కొచ్చి విమానాశ్రయం తరహాలో తీర్చిదిద్దాలంటూ సీఎం రేవంత్ అధికారులను ఆదేశించడంపై స్పందిస్తూ రామ్మోహన్ ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేశాయని ఆరోపించారు. తెలంగాణను ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందని వెల్లడించారు. ఇక్కడ ఏరో స్పేస్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేస్తే స్థానికులకు ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. విమానాలను మనదేశంలోనే తయారు చేసుకోవాలన్నది ప్రధాని మోదీ సంకల్పమని, అలాంటి పరిశ్రమను హైదరాబాద్ సమీపంలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ చెప్పారు.

**వరంగల్‌లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయ్: కిషన్‌రెడ్డి**

ఓరుగల్లుకు విమాన సేవలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని కిషన్‌రెడ్డి చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్‌లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. రామప్పకు యునెస్కో గుర్తింపు లభించినప్పుడే ప్రధాని మోదీ వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు.

# మోదీ మంచోడే.. కిషన్ రెడ్డి సైంధవుడు

మొదటి పేజీ తరువాయి

ఎదగడం ఓర్వలేక అసూయతో రగిలిపోతున్నారని ఆరోపించారు.

**ఏడాది కాకముందే దిగిపో అంటున్నరు..**

పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే కొంతమంది ఓర్వలేకపోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కాకముందే మమ్మల్ని దిగిపోమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారు. పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారని విమర్శించారు. పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా? అని ప్రశ్నించారు. పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదు మంచితనం.. తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కేసీఆర్ చెప్పే హరికథలు, పిట్టకథలు నడవు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి లూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి, నానా కష్టాలు పడి వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి నేనే తీసుకువచ్చానని చెపుతున్నాడు అని సీఎం అన్నారు. తాను రాజకీయాల్లో రాణించడంలో వనపర్తి పాత్ర ఎంతో ఉందని, వనపర్తి తనకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. "వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాది. వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు. వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి. వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డ" అని రేవంత్ వెల్లడించారు.

**22 వేల కోట్ల రుణమాఫీ..**

25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని సీఎం రేవంత్ ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని విమర్శిచారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డ లు గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. అలాగే 50 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారని, అందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ.4500 కోట్ల చెల్లించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని అన్నారు. వనపర్తి సాక్షి గా ఈ రోజు రూ.1000 కోట్ల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని, అయినా కూడా స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత తనదే అని సీఎం రేవంత్ ప్రకటించారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా..? అని ప్రశ్నించారు. అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని, 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశామని, ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించామని సీఎం గుర్తు చేశారు.



**కేసీఆర్ వల్లే కృష్ణా నీటిలో రాష్ట్రానికి అన్యాయం..**

తాను ఈ 14 నెలల కాలంలో 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చానని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ 12 ఏళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలో కేవలం కిషన్‌రెడ్డికి, బండి సంజయ్‌కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయన్నారు. వీరిద్దరు కేంద్రం నుంచి చిల్లిగవ్వ తేలేదన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్ష కోసం కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ రాకుండా రెండుసార్లు కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని, ఆయన వస్తే సమీక్షకు రాలేదన్నారు. ఈటల రాజేందర్ వచ్చి మేడ్చల్ వరకు మెట్రోను విస్తరించాలని కోరారని తెలిపారు. కేంద్రం దగ్గర ఉన్న సీబీఐ, ఈడీతో ఎంతకాలం బెదిరిస్తారని ప్రశ్నించారు. చావు ఒక్కసారే వస్తుందని వ్యాఖ్యానించారు. వచ్చే పార్లమెంట్ సమావేశాలకు ముందు కిషన్‌రెడ్డి సమీక్ష పెడితే తెలంగాణ ఎంపీలంతా వచ్చి ప్రతిపాదనలు ఇస్తారని, వాటి ప్రకారం నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. కృష్ణానదిలో 811 టీఎంసీల నీటిలో ఏపీకి 512 టీఎంసీల కేటాయింపును సమర్థిస్తూ కేసీఆర్ పెట్టిన సంతకం తెలంగాణకు యమపాశమైందని అన్నారు. ఆనాడు పోతిరెడ్డిపాడు పొక్క పెంచుకోవడానికి తండ్రి వైఎస్ఆర్‌కు, స్వరాష్ట్రం ఏర్పడ్డాక రాయలసీమ లిఫ్టుకు పునాది వేసి కొడుకు జగన్‌కు కేసీఆర్ సాయం చేశారని ఆరోపించారు. పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్.. కాంగ్రెస్ హయాంలో 32 కిమీలు పూర్తయిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను వదిలేశారని మండిపడ్డారు. రోజా ఇంటికి వెళ్లి రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తానని చెప్పి లిఫ్టుకు కర్త, కర్మ, క్రియగా మారారని ధ్వజమెత్తారు.

రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు క్రియాశీలకంగా పనిచేశారని, 10 ఏళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చామని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పుకొచ్చారు. 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించినట్లు వెల్లడించారు.

# ఎస్ఎల్‌బీసీ పాపం కేసీఆర్‌దే..

మొదటి పేజీ తరువాయి




ఆదేశించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 4 వేల క్యూసెక్కులు, 30 టీఎంసీల నీటిని గ్రావిటేషన్ పద్ధతిలో నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల తాగు నీటి అవసరాలు తీర్చడానికి 2005లో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్ట్ మొదలు పెట్టారని తెలిపారు. అప్పటి నుంచి 2014 వరకు దాదాపు 32 కిమీల టన్నెల్ పూర్తి చేశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టు పూర్తయ్యి నల్గొండ ఫ్లోరైడ్ బాధితుల సమస్యకు పరిష్కారం చూపిస్తుందని అభిప్రాయపడ్డామన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఈ ప్రాజెక్టును పక్కన పెట్టి, కనీసం విద్యుత్ చార్జీలు చెల్లించకపోతే.. కరెంట్ సరఫరా నిలిపివేశారని అన్నారు. దీంతో 10 ఏళ్లు ప్రాజెక్టు ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగ తీసుకొని టన్నెల్ బోర్ రిపైర్ పనులు క్లియర్ చేసి పనులు మొదలు పెట్టామని, కానీ అనుకోకుండా ఈ ప్రమాదం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాపం ఖచ్చితంగా కేసీఆర్‌దేనని సీఎం మండిపడ్డారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు 11 సంస్థలు ఈ రెస్క్యూలో పని చేస్తున్నారని వివరించారు.

ప్రమాదాలు జరిగినప్పుడు రాజకీయాలు చేయడం కాదని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని రేవంత్ రెడ్డి తెలిపారు. విపత్తు టైంలో జాతీయ స్థాయిలో నిపుణులైన 11 కేంద్ర సంస్థలు, ప్రైవేటు ఏజెన్సీలు తొమ్మిది రోజులుగా సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయని గుర్తు చేశారు. గల్లంతైన 8 మంది ఆచూకీ ఇప్పటి వరకూ తెలియలేదని, ఈ ఆపరేషన్ కొలిక్కి రావడానికి మరో రెండు, మూడ్రోజుల టైం పడుతుందని అధికారుల సమీక్షలో తేలిందని అన్నారు. కన్వేయర్ బెల్ట్ పాడవటం వల్ల సిల్టు తొలగించేందుకు ఆటంకం ఏర్పడిందని, సోమవారం సాయంత్రానికి కన్వేయర్ బెల్ట్ అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారని తెలిపారు. మట్టి తీసిన తరువాత మిషన్ తొలగించి, గల్లంతైన వారిని గుర్తించాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి ప్రమాదంపై రాజకీయం చేయడం తగదని, సొరంగంలో గల్లంతైన కుటుంబాలకు అన్ని పార్టీలు అండగా ఉండాలని సూచించారు. మనో ధైర్యం కోల్పోలేదని, మరింత పట్టుదలతో ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందని వివరించారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, టన్నెల్ పనుల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగకూడదనే ఉద్దేశంతో మనుషులు మిషిన్లతో పాటు అవసరం అయితే రోబోలను ఉపయోగించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.

# ఉగాదికి గద్దర్ అవార్డులు

- గత పదేళ్లలో సినీ కళాకారులకు సరైన ప్రోత్సాహం లేదు
- నంది పురస్కారాల పంపిణీలోనూ నిర్లక్ష్యం
- ప్రజాప్రభుత్వంలో అందరినీ గౌరవిస్తాం
- నాటకరంగ కళాకారులకూ పురస్కారాలు
- భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం భట్టి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



నంది అవార్డుల స్థానంలో తెలంగాణలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత నంది అవార్డులను తెలంగాణలో ఇవ్వలేదు. వాటి స్థానంలో ప్రజాగాయకుడు గద్దర్ పేరిట అవార్డులు ఇవ్వాలని నిశ్చయించడం జరిగింది. కాగా వాటిని ఎప్పటి నుంచి ప్రారంభించనున్నారు అన్నదానిపై కూడా తాజాగా ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. 2025 ఉగాది నుంచి గద్దర్ సినీ అవార్డులను ప్రదానం చేయాలని ఫిక్స్ అయింది. ఈ విషయాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ ఆధ్వర్యంలో 'శ్రీభక్త రామదాసు 392వ జయంత్యుత్సవాల'ను ఘనంగా నిర్వహించారు. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఉప ముఖ్యమంత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. గత పదేళ్లలో సినిమా కళాకారులకు సరైన ప్రోత్సాహం అందలేదని, ఏటా వారికిచ్చే 'నంది' పురస్కారాలు కూడా ఇవ్వకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే కళాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఏటా ఉగాది రోజున సినీ కళాకారులకు 'గద్దర్ తెలుగు సినిమా పురస్కారాలు' ఇవ్వాలని నిర్ణయం తీసుకుందన్నారు. సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ డా.అలేఖ్య పుంజాల కోరిన మేరకు నాటకరంగ కళాకారులకు రాష్ట్రస్థాయి నాటక పోటీలు నిర్వహించి, అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారన్నారు. ఈ సందర్భంగా 'పద్మశ్రీ' పురస్కార గ్రహీతలు డా.యెల్లా వెంకటేశ్వర రావు, డా.శోభారాజులతోపాటు సంగీత విద్వాంసులు రాఘవాచార్యులు, హరిప్రియ, శేషులత, ప్రేమమూర్తి, కోవెల శాంత, డి.వి. మోహన్ కృష్ణలను ఘనంగా సత్కరించారు. సుమారు 600 మంది సంగీత కళాకారులతో సామూహిక 'శ్రీరామ సంకీర్తనం' గోష్ఠి గానం సాయంత్రం వరకు నిర్విరామంగా కొనసాగింది. కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ కార్యదర్శి మనోహర్, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
03.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## భారత్ హ్యాట్రిక్

విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో: ఐసీసీ చాంపియన్స్ టోర్నీలో గ్రూప్ దశను భారత్ అజేయంగా ముగించింది. ఆదివారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్ లో న్యూజిలాండ్ పై 44 పరుగుల తేడాతో విజయం సాధించింది. దుబాయ్ లో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్ (79 ) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మ్యాట్ హెన్రీ ఫైఫర్ తో సత్తా చాటాడు. ఛేదనలో కివీస్ తడబడింది. 45.3 ఓవర్లలో 205 పరుగులకు ఆలౌటయ్యింది.మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (120 బంతుల్లో 81, 7 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. వరుణ్ చక్రవర్తి (5/42) సత్తా చాటాడు. వన్డేల్లో తనకిదే తొలి ఫైఫర్ కావడం విశేషం. ఈ విజయంతో గ్రూప్-ఏ లో అగ్రస్థానంలో నిలిచి సెమీస్ లో అడుగుపెట్టింది. కివీస్ రెండో స్థానం దక్కించుకుని, నాకౌట్ కు చేరింది. మంగళవారం జరిగే తొలి సెమీస్ లో ఆస్ట్రేలియాతో భారత్, బుధవారం జరిగే రెండో సెమీస్ లో సౌతాఫ్రికాతో న్యూజిలాండ్ తలపడనున్నాయి.




# ప్రపంచ అందాల పోటీలను వ్యతిరేకించండి

- పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ పిలుపు

సూర్యాపేట,విశాలభారతి: మహిళల మధ్య విద్వేష పూరిత, మార్కెట్ మాయజాల అందాల పోటీలను నిర్వహిస్తూ మహిళలను విభజిస్తూ తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవడానికి కార్పోరేట్ శక్తులు, ప్రభుత్వాలు కలసి మహిళలని అన్ని రకాలుగా అణచివేతకు గురి చేయడానికి హైదరాబాదులో మే 8న జరిగే ఈ అందాల పోటీలకు వ్యతిరేకంగా పోరాడాలని, పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సభను పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అనసూయ పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన స్త్రీ, పురుషుల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం లేదని, రోజు రోజుకు మహిళలపై హింస, దాడులు, అణిచివేత పెరుగుతున్నాయని, వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వ పాలనలో మూఢత్వ, అంద విశ్వాసాలు, పితృ స్వామిక భావాజాలం బలపడుతుందని, వీటిని పెంచిపోషిస్తున్నారని అన్నారు. మహిళ హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న మహిళా కార్యకర్తలపై రాజ్యం ఉపా చట్టాలను ఆపాదిస్తూ ప్రజాస్వామిక హక్కులను కాల రాస్తున్నారని అన్నారు. మహిళలంతా ఐక్యంగా ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8 న గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు జరపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి రామలింగమ్మ, పులుసు సుజాత,జిల్లా కమిటీ సభ్యులు జయలక్ష్మి, జయసుధ,ఖాతా లింగమ్మ, సంతోష, సామ ఉపేంద్ర, నాగలక్ష్మి,నవ్య ,మహేశ్వరి, శృతి, పావని తదితరులు పాల్గొన్నారు.







# మహిళా సాధికారతే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్

- ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధుల ఆద్వర్యంలో
- విజయవంతంగా మహిళా జాబ్ మేళా
- పెద్దఎత్తున పాల్గొన్న అమనగల్లు పట్టణ ప్రాంత మహిళలు
- త్వరలో నియోజకవర్గ అన్ని మండలాల్లో
- మహిళా జాబ్ మేళ ద్వారా రిక్రూట్మెంట్ డ్రైవ్స్
- ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ నుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఆమనగల్లు,విశాలభారతి : వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చని టాస్క్ సి.ఓ.ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ నుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు.ఆదివారం అమనగల్లు పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతమైంది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపనీ ప్రతినిధుల బృందం జాబ్ మేళలో పాల్గొన్న అమనగల్లు పట్టణ ప్రాంత మహిళల నుండి అప్లికేషన్స్ స్వీకరించారు.. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మహిళా జాబ్ మేళలు నిర్వహించి రిక్రూయిట్మెంట్ చేపట్టనున్నారు.ఈ సంధర్భంగా టాస్క్ సి.ఓ.ఓ నుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంత మంచి అవకాశన్ని అమనగల్లు పరిసర ప్రాంతమహిళలకు,నిరుద్యోగయువతులకు అందుబాటులోకి తెచ్చిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ వారికి ధన్యవదాలుతెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారికి అన్ని ఆర్థిక భరోసాను అందించి వారు అన్నిరంగాలలోముందుండి మహిళా సాధికారత సాధించడానికి ఎప్పుడు కూడా తన వంతు కృషి చేస్తానని ఈ జాబ్ మేళకు విచ్చేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న మహిళామణులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జాబ్ మేళాలోపాల్గొన్న మహిళామణులు మాట్లాడుతూ మహిళల కోసం ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టి,మహిళల ఎదుగుదలకు గొప్ప సహకారం అందిస్తున్న నుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళలు, ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులు ఉషా , శ్రీకాంత్, సింహాచలం బృందంతో పాటు టాస్క్ సిబ్బంది లావణ్య, మరియు నాయకులు సింగంపల్లి మాజీ సర్పంచ్ నర్సింహ, మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్ ,రాజశేఖర్ మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ శ్రీరాములు, చంద్రశేఖర్ అభినవ్ రెడ్డి, కొండల్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

- తొలి రోజు ఉపవాస దీక్ష విరమణ

ఆమనగల్లు,విశాలభారతి : పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు కడ్తాల్ స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసము ఉపవాస దీక్షలు ప్రారంభము నేపద్యములో ముస్లిం సోదరుల యొక్క మొదటి రోజు ఉపవాస దీక్ష విరమణ (ఇఫ్తార్) సందర్భముగా ప్రతి సంవత్సరం మాదిరిగా కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో పాత మజీద్( మజీద్ ఖుబా) మరియు కొత్త మజీద్ దగ్గర స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మిలిత సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. హిందూ ముస్లింలు సోదర భావం కలిగి ఉండాలని మాజీ సర్పంచ్ తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మసీదుల దగ్గర ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో తొలిరోజు ఉపవాస దీక్ష విరమింపజేశారు. అదేవిధంగా పవిత్ర రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల సౌకర్యార్థం రంజాన్ మాసం పొడవునా మజీదులో చల్లటి సురక్షితమైన మంచినీరు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మజిద్ పెద్దలు మోలీ సాబ్,అబ్దుల్ రహూఫ్, జావిద్, మాజీ జెడ్పిటిసి సభ్యులు దశరథ్ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయకలి, సీనియర్ నాయకులు జహంగీర్ అలీ,రాఘవాచారి, పాండు,ఇర్షద్,ఇమ్రాన్, నాయకులు రామచంద్రయ్య, వెంకటేశ్,మహేష్,చెన్నయ్య, సురేష్,బాబులు,ఎర్రోళ్ల యాదయ్య,రాజు, కరుణాకర్, ప్రశాంత్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గొడవలు వద్దు - రాజీలు ముద్దు

- జాతీయ మెగా అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి
- మీరే తేల్చుకొండి వివాదాలు కావాలా...? రాజీలు కావాలా...?



విశాలభారతి,ఎల్కతుర్తి / భీమదేవరపల్లి : మార్చి 8 న, అడిషనల్ జెఎఫ్ సిఎం హన్మకొండ కోర్టులో "జాతీయ మెగా లోక్ అదాలత్" ఉన్నందున మీపై కానీ, మీకు తెలిసిన వాళ్లపై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులు పూర్తిగా క్లోజ్ చేయబడతాయని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, వంగర ఎస్సైలు మహేందర్, సాయిబాబు, దివ్య తెలిపారు. యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్ కేసులకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన, చిన్నచిన్న దొంగ తనం కేసులు, కరోనా అప్పుడు వేసిన నో మాస్క్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ కేసులు ఇతర రాజీపడదగు కేసులు నేషనల్ లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని కేసు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# కేంద్ర మంత్రి కుమార్తెకు లైంగిక వేధింపులు..!

మొదటి పేజీ తరువాయి

చేశారు. జల్గావ్ జిల్లాలోని ముక్తాయ్ నగర్‌లో ఈ లైంగిక వేధింపుల సంఘటన జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి ఒక నిందితుడిని అరెస్టు చేశారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. జల్గావ్‌లో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా సంత్ ముక్తాయ్ యాత్ర జరుగుతుంది. రెండు రోజుల క్రితం, ఈ యాత్ర సందర్భంగా కేంద్ర మంత్రి కుమార్తె, ఆమె స్నేహితులు వెళ్లారు. ఈ సందర్భంగా కొందరు దుండగులు వారిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. ఈ సంఘటన ముక్తాయ్‌నగర్ తాలూకాలోని కోత్లి గ్రామంలో జరిగింది.

నిందితులైన అబ్బాయిలు అమ్మాయిల గుంపుపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం, వారిని ఆటపట్టించడం ప్రారంభించారు. స్థానికుల కథనం ప్రకారం, ఈ యువకులు తమ మొబైల్ ఫోన్లలో రహస్యంగా వీడియోలు తీస్తూ, అశ్లీల వ్యాఖ్యలు చేస్తుశారు. యువకుల చర్యలు పెరుగుతున్నట్లు చూసిన సెక్యూరిటీ గార్డు వారిని ఆపడానికి ప్రయత్నించాడు. కానీ దుండగులు దుర్భాషలాడుతూ, సెక్యూరిటీ గార్డుపై దాడి చేశారు. ఈ సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ తర్వాత విషయం ముక్తాయ్ నగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది.

ఈ సంఘటన తర్వాత, కేంద్ర మంత్రి ఆగ్రహంతో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. తాను ఇక్కడికి ఎంపీగా, కేంద్ర మంత్రిగా కాకుండా ఒక బిడ్డకు తండ్రిగా వచ్చానని ఆయన అన్నారు. తన కూతురు సురక్షితంగా లేకపోతే సాధారణ బాలికల భద్రత ఏమవుతుందని మంత్రి ప్రశ్నించారు. ఈ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 'ఒక ప్రజా ప్రతినిధి కూతురికే ఇలా జరిగితే, సామాన్యుల కూతుళ్లను ఎవరు రక్షిస్తారు' అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫిర్యాదు తర్వాత, ముక్తాయ్‌నగర్ పోలీసులు నిందితులైన యువకులపై కేసు నమోదు చేశారు. ఒక నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. సీసీటీవీ ఫుటేజ్, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు చెబుతున్నారు. ఈ సంఘటన ముక్తాయ్ నగర్, జల్గావ్ లలో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించింది. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి కార్యకర్తలు, స్థానికులు పోలీస్ స్టేషన్ వెలుపల ప్రదర్శన నిర్వహించారు. అదే సమయంలో, రాజకీయ వర్గాల్లో కూడా ఈ అంశంపై తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ప్రజలకు 'అడుక్కోవడం' అలవాటయింది



విశాలభారతి, నేషనల్ బ్యూరో: బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి, మధ్యప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ప్రహ్లాద్ పటేల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రజలు చేయి చాచేందుకు అలవాటు పడిపోయారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. రాజగఢ్ జిల్లాలో వీరాంగన రాణి అవంతీబాయ్ లోధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై ప్రసంగించిన సందర్భంగా ప్రహ్లాద్ పటేల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

'ప్రభుత్వం నుంచి అడుక్కుని తీసుకునేందుకు ప్రజలు అలవాటుపడ్డారు. నేతలు వచ్చినప్పుడల్లా వారికి గంప నిండుగా అర్జీలు ఇస్తుంటారు. స్టేజీలపైన నేతలకు పూలమాలలు వేసి చేతుల్లో అర్జీలు పెడుతుంటారు. ఇది మంచి అలవాటు కాదు. ఇలా అర్థించే బదులు ఇచ్చే అలవాటును పెంపొందించుకోవాలి. దాంతో సమాజంలో సంస్కారం పెరగడంతోపాటు జీవితం ఆనందమయం అవుతుంది' అన్నారు.చేయిచాచే వారివల్ల సమాజం బలహీనమవుతుందని, ఉచితాలకు ఆకర్షితులు కావడం ధీర మహిళల లక్షణం కాదని పటేల్ చెప్పారు. అమరులను గౌరవించుకోవడం అంటే వారు చూపిన మార్గంలో వారి ఆదర్శాలకు అనుగుణంగా జీవించడమేనని అన్నారు. నిజమైన దేశభక్తులు చేయిచాచి అర్థించినట్టు మనం ఎక్కడైనా విన్నామా..? అని ప్రశ్నించారు. నర్మదా పరిక్రమ యాత్రికుడిగా తాను దానాలు స్వీకరించానని, కానీ అవి నా కోసం కాదని, నాకు ఏదైనా ఇచ్చినట్లు చెప్పే వ్యక్తి ఎవరూ లేరని అన్నారు.ప్రహ్లాద్ పటేల్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మధ్యప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు జీతూ పట్వారీ.. పటేల్ వ్యాఖ్యలను ఖండించారు. ఆయన రాష్ట్ర ప్రజలను అవమానించారని అన్నారు. ప్రజలను భిక్షగాళ్లు అనే స్థాయికి బీజేపీ అహంకారం పెరిగిపోయిందని మండిపడ్డారు. ప్రజల కష్టాలు, ఆశలు, కన్నీళ్లను ఆయన అవమానించారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తే భిక్షగాళ్లంటూ అవమానిస్తారా అని మండిపడ్డారు. త్వరలో బీజేపీ నేతలే ఓట్లు అడుక్కుంటూ వస్తారని, అప్పుడు ప్రజలు గుణపాఠం చెప్పాలని అన్నారు.



# తీగల మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలి

- తీగల గిరిధర్ రెడ్డికి అభినందనలు
- ఆదర్శ రెడ్డి సంఘం

నూతనకల్, విశాలభారతి: నూతనకల్ ఆదర్శ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్తీగల గిరిధర్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీగల గిరిధర్ రెడ్డికి ఏ పదవి చెప్పట్టిన పదివి న్యాయం చేస్తూ ప్రజలకు సేవలు చేశారని కొనియాడారు.ఆయన భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రెడ్డి సంఘం సంఘం అధ్యక్షులు కోమరవెల్లి విఠల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సాబాది వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బద్దం లింగారెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి, యాస నారాయణ రెడ్డి, ఇమ్మారెడ్డి మల్లారెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, చీదుమల్ల గంగారెడ్డి, యాస శ్రీనివాస్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్ రెడ్డి,బూరెడ్డి మధుసూదన్ రెడ్డి,బండారి రవీందర్ రెడ్డి,యాస చంద్రశేఖర్ రెడ్డి, కోమటిరెడ్డి అమృత రెడ్డి, యాస సత్తిరెడ్డి,యాస సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
03.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## మిర్చి రైతులను ఆదుకోవాలి

నూతనకల్, విశాలభారతి:
దేశవ్యాప్తంగా మిర్చి రైతులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని,అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టి మిర్చి పంటను పండిస్తే ఇప్పుడు ధర పడిపోవడంతో రైతులు ఆవేదనకు గురై ఆత్మహత్య చేసుకుంటున్నారు అని టిపిసిసి నూతనకల్ మండల సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు, మిర్చి రైతులు రైతులు అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని ఆరుగాల కష్టపడి పండించిన మిర్చి పంట ను మార్కెట్ కి తీసుకెళ్తే క్వింటా మిర్చి 10 నుండి 14 వేల రూపాయల పలకడంతో పెట్టుబడు ఖర్చు కూడా చూడట్లేదని కేంద్ర ప్రభుత్వం తక్షణమే చొరువచూపి మిర్చిని క్వింటకు గాను 20వేల నుండి 25 వేల వరకు కొనుగోలు చేసి దేశ రైతాంగాన్ని ఆదుకోవాలి కోరారు.

GENERAL NEWS

# శ్రీపాదరావు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి




తొర్రూరు, విశాలభారతి:
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని బోప్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు.మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని ఆదివారం డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాదరావు ఒకరని, వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని, ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు. తండ్రి బాటలో మంత్రి శ్రీధర్ బాబు నడుస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాడని తెలిపారు. రాజకీయాలకు వన్నె తీసుకువచ్చాడని కొనియాడారు.



# సందడిగా భట్రాజు ఆత్మీయ సమ్మేళనం

తొర్రూరు, విశాలభారతి:
జీవిత ప్రయాణంలో నిత్యం బిజీగా గడిపే వారంతా ఒక్కచోట పోగయ్యారు. వృత్తి జీవితాన్ని కాసేపు పక్కన పెట్టి బంధువులతో ఆనందంగా గడిపారు.ఆత్మీయ సమ్మేళనం ద్వారా అనుబంధాలను, బంధుత్వాలను పటిష్టం చేసుకున్నారు. ఆరు తరాల బంధుగణమంతా తరలిరాగా కొత్త తరానికి పాత తరాన్ని పరిచయం చేశారు.ఈ అనుబంధాల కలయికకు తొర్రూరు లో నిర్వహించిన భట్రాజు కుల ఆత్మీయ సమ్మేళనం వేదికైంది. పట్టణంలోని సాంప్రదాయ ఫంక్షన్ హాల్ లో ఆదివారం భట్రాజు కుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆరు తరాలకు చెందిన 141 కుటుంబాలు ఒకే వేదికపై కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. తొర్రూరు,గుర్తూరు, వెలికట్ట గ్రామాలకు చెందిన భట్రాజు బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ మండలంలోని భట్రాజు కుల బంధు గణమంతా ఒక్కచోటికి చేరి ప్రేమ, ఆప్యాయతలను కలబోసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు ఐక్యతకు దోహదపడతాయని, కులంలో ఎదిగిన వారు సామాజిక వర్గ అభ్యున్నతికి పాటుపడాలని సంఘ రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్ రాజు లు కోరారు.పూర్వం రాజుల కాలంలో కవీశ్వరులుగా,మేధో సంపన్నులుగా భట్రాజులు పేరుగాంచారని కొనియాడారు. ఐక్యతతోనే ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కుల ప్రముఖులు ప్రతి కంఠం దేవేందర్ రాజు,కళాధర్ రాజు,కృపాకర్ రాజు,భాస్కర్ రాజు,నారాయణ రాజు,దయాకర్ రాజు, విశ్వధర్ రాజు,అశోక్ రాజు, సత్యాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పట్టాను తొలగించండి



తొర్రూరు, విశాలభారతి:
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మాటేడు గ్రామానికి చెందిన వల్లపు వెంకన్న వారసత్వం గా వస్తున్న భూమిని తన అన్న (సాయిలు) ఆక్రమించి పట్టా చేసుకొని బెదిరిస్తున్నాడని వాపోయాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం తన తల్లిదండ్రుల నుండి వారసత్వంగా వచ్చిన మొత్తం 12 ఎకరాల భూమిలో సమాన వాటాలుగా 5ఎకరాలు పంచుకోగా మిగిలిన 2 ఎకరాల భూమిని తమ తల్లిదండ్రుల పోషనార్థం వారికి కేటాయించామని. తల్లిదండ్రులకు కేటాయించిన భూమిని అక్రమంగా పట్టా(201819) చేసుకొని ఇదేంటి అని అడగక మాపై బెదిరింపులకు పాల్పడుతున్నాడు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులకు సంబంధించిన భూమి గతంలోనే హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తికి అమ్మినాము ఆ వ్యక్తి తొర్రూరు పట్టణనికి చెందిన కోటిరెడ్డి అనే వ్యక్తికి అమ్మినాడు.మోకాలు వారు ఉన్నా పట్టాలో మా అన్న (సాయిలు) పట్టా తన పేరు మీద చేసుకుని భూమిని కబ్జా చేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని.ఈ విషయమై స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని. ఇకనైనా తహసిల్దార్ విచారణ జరిపి అక్రమంగా పట్టాలో ఎక్కించుకున్న 2ఎకరాల భూమిని తొలగించి న్యాయం చేయాలని కోరారు.



# ట్రాక్టర్ల వెనక రేడియం స్టిక్కర్లు ఉండాల్సిందే

- ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు

పినపాక, విశాలభారతి:
ప్రమాదాల నివారణకు వాహనాల వెనుక భాగంలో తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు వేయించాలని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో సీతారాంపురం గ్రామం వద్ద ట్రాక్టర్లను ఆపి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రేడియం స్టిక్కర్లు వేయించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ రాత్రి వేళల్లో ట్రాక్టర్ ట్రక్ వెనక భాగం కనపడక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తప్పనిసరిగా వాహన యజమానులు తమ వాహనాల వెనుక రేడియం స్టిక్కర్లు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివ పార్వతులు కనిపించారంటూ వ్యక్తి పూనకాలు





మణుగూరు, విశాలభారతి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఓ వ్యక్తి వింతగా ప్రవర్తిస్తున్నాడు. తనకు శివపార్వతులు కనిపించారంటూ పూనకం వచ్చినవాడిలా ప్రవర్తిస్తూ, త్వరలో ఈ ప్రాంతం శైవ క్షేత్రంగా వర్ధిల్లుతుందని చెప్పాడు. నాలుగు నెలల కాలంలో ఇది రెండో ఘటన కాగా, అటవీ భూముల ఆక్రమణ కోసం దేవుడు పేరుతో డ్రామాలుచేస్తున్నారంటున్నారు స్థానికులు. ఈ ఘటన భద్రాది కొత్తగూడెం జిల్లా లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మణుగూరుకు తూర్పు దిక్కున ఉన్న రథం గుట్టం వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన శివశక్తి మహా పీఠం వద్ద శివ పార్వతులు తిరుగుతున్నారని, వారిని తాను చూశానని త్వరలో ఈ ప్రాంతం మరో శైవక్షేత్రం కాబోతుందంటూ ఆటో డ్రైవర్ సత్యనారాయణ చెప్తున్న మాటలు జనాలను కన్ఫ్యూజ్ చేస్తున్నాయి. ఇక్కడ అభివృద్ధి వేగంగా జరగనుందని, వచ్చే భక్తుల వద్ద ఎటువంటి డబ్బులు తీసుకోరాదని, ఈ గుడికి సంబంధించి ఏ అంశంలోనైనా ఇబ్బంది కలిగితే తనను సంప్రదించాలని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తున్నాయి.గత కొంతకాలంగా మణుగూరు ప్రాంతంలో శివుడి పేరుతో పూనకాలు రావడం, తమకు శివయ్య కనిపిస్తున్నాడని చెప్పడం ఇది రెండో ఘటన. నాలుగు నెలల క్రితం ఇలాగే ఓ బాలుడు కమలాపురం ప్రాంతంలో భూమిలో శివలింగం ఉందంటూ తనను బయటకు తీయాలంటూ మూడు రోజులు హడావుడి చేసి ఊరు నుంచి వెళ్ళిపోయాడు. ఇప్పుడు మళ్లీ మరో వ్యక్తి వచ్చి తనకు శివపార్వతులు కనిపిస్తున్నారంటూ చెప్పడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గతంలో బాలుడు.. ఇప్పుడు ఈ ఆటో డ్రైవర్ సత్యనారాయణ.. చెప్తున్న ప్రదేశాలు అటవీ ప్రాంతానికి సంబంధించినవి కావడంతో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఎంసి చైర్మన్

నూతనకల్, విశాలభారతి:
దిర్శనపల్లి క్రాస్ రోడ్ ఎస్ వి పంక్షన్ హాల్ లో ఎర్రపహడ్ గ్రామానికి చెందిన యువజన నాయకుడు చామకూరి ప్రశాంత్ వివాహ వేడుక కు హజరై వధూవరులను ఆశీర్వదించిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండపల్లి సాగర్ గౌడ్, అనంతుల వెంకన్నగౌడ్ (అంగడి )మల్లీశ్వరి , బద్దం వెంకటరెడ్డి, బూడిద శ్రీనివాస్, పసుల రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, శీలం మధు గౌడ్,సమ్మెట వెంకటేష్,మల్లేష్, దొంతుల శ్రీకాంత్, మూడ్ మోహన్ నాయక్, శ్రీపాద అశోక్, లింగాల సందీప్, తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరంగల్ చిరకాల కోరికను నెరవేర్చిన ప్రధాని



తుంగతుర్తి, విశాలాభాతి:
తెలంగాణ రాష్ట్రం లోని వరంగల్ జిల్లా లోని మామునూరు కు కేంద్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం రెండు వందల ఐదు కోట్ల రూపాయలు కేటాయించడం పై బిజెపి సూర్యాపేట డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ గారు హర్షం వ్యక్తం చేసారు.ఇది తెలంగాణ రాష్ట్ర వరంగల్ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ అందించిన కానుక అని తెలిపారు. ఇక మీదట తెలంగాణ రాష్ట్రము లో వరంగల్ జిల్లా ఎంతో అభివృద్ధి చెందానుంది అని,ప్రధాని నరేంద్ర మోదీ గారు తెలంగాణ అభివృద్ధి కోసం నిధుల వర్షం కురిపిస్తున్నారు. ఇక మీదట తెలంగాణ ప్రాంతం అభివృద్ధి లో ముందు నిలువనుంది. ఇచ్చిన హామీ ని లబెట్టుకుంటూ దీన్ని ఏర్పాటు చేస్తున్నారని, ఇంతకు ముందు నిజామాబాద్ కు సంక్రాంతి కానుకగా పసుపు బోర్డు ప్రకటించడం తెలంగాణ కే గర్వకారణం అని తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి చెందాలంటే ప్రధాని నరేంద్ర మోదీ కే సాధ్యం.తెలంగాణ ప్రజలు ప్రధాని కి ఎంతో రుణ పడి ఉన్నారు, ప్రతిపక్షాలు భారతీయ జనతా పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ పై అర్థం లేని ఆరోపణలు చేయడం వ్యర్థం అని ఆయన అన్నారు.

## కాలని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:
హయత్ నగర్ డివిజన్లోని మహేశ్వరి కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఆదివారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాలనీలోని సమస్యలు మరియు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలను కాలనీవాసులు అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు తమ కాలనీలో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసనతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని తెలపడంతో, కార్పొరేటర్ స్పందించి సంబంధిత అధికారులకు మహేశ్వరి కాలనీవాసుల సమస్యలను వివరించి వీలైనంత త్వరగా భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్స్ సదుపాయం ఏర్పాటు చేసే కృషి చేస్తానని కాలనీవాసులకి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాలనీ అధ్యక్షులు పాండవ్ రెడ్డి , సంక్షేమ సంఘం సభ్యులు సుధాకర్ రెడ్డి , నరసింహ , నరేంద్ర రాజు , కుమారస్వామి , శ్రీనివాస్ రెడ్డి , శ్రవణ్ , రవి మరియు కాలనీ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటాం

- జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండాలి
- జర్నలిస్టు రఘు చిత్రపటానికి నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ

కోదాడ, విశాలభారతి:
ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పీఎస్ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్థంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎంజెఎఫ్ జిల్లా నాయకులు పిడమర్తి గాంధీ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎంజెఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలి
- కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు

కోదాడ, విశాలభారతి:
కోదాడ పట్టణంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని కటకోమ్మగూడెం రోడ్డులోని గ్రౌండ్లో కోదాడ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. నేటి యువత చదువుతోపాటు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులకు క్రీడల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, మొదటి బహుమతి దాత రాజేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, కర్ల సుందర్ బాబు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక అధ్యక్షులు పంది తిరపయ్య, షేక్ మస్తాన్ నిర్వాహకులు లాజర్, భరత్, కోటేష్, సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
03.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## టెంపుల్ ల్యాండ్ కబ్జాకు వ్యక్తుల యత్నం



**నాచారం ,విశాలభారతి:** మల్లాపూర్ డివిజన్ సుభాష్ నగర్ లో టెంపుల్ ల్యాండ్ కబ్జాకు ప్రయివేట్ వ్యక్తుల యత్నం చేశారు. దీంతో స్థానికులు అడ్డుకొని న్యాయం చెయ్యాలంటూ సుభాష్ నగర్ ప్రధాన రహదారిపై బైటయించి నిరసన వ్యక్తం చేశారు



ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో
# ఉచిత మెగా వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చందానగర్ డివిజన్ పరిధిలో దీప్తిశ్రీ నగర్ పార్కులో హెల్త్ కేర్ సెంటర్,మెడికవర్ హాస్పిటల్స్, సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ఎత్తు,బరువు,కంటి,దంత, రక్తపోటు,షుగర్,పల్స్, ఈ.సీ.జీ. బిఎండి (ఆర్థో)కు సంబందించిన పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అందులో భాగంగా వైద్యులు డాక్టర్ ఆదిత్య (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ సలీం (కొ డెంటల్), డాక్టర్ నిసార్, డాక్టర్ విజన్ ఐ కేర్ వైద్యసేవలు అందించారు.వైద్య శిబిరంలో వృద్ధులు, మహిళలు,పిల్లలకు 90 మందికి వైద్యసేవలు అందించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కనుక కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగ,ధ్యానము,నడక, కనీసం 40 నిమిషాలు చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు,సీజనల్ ఫ్రూట్స్, పాలు,పాల ఉత్పత్తులు, చేపలు,గ్రుడ్లు,తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని,ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ఆల్కహాల్, పొగాకు,పొగాకు ఉత్పత్తులు,ఇతర మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు.అనారోగ్యంగా ఉంటే,అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు.మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాలని తెలిపారు .ఈ వైద్య శిబిరంలో కాలనీ అసోసియేషన్ నాయకులు సీతారామయ్య,సురేష్, సుమన్ రెడ్డి,మంగపతి, విజయ్ కుమార్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వర రాజు,మరియు హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# భక్తుల కోరికలు తీర్చే దైవం పెద్దమ్మ తల్లి

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం..
- నీలం మధు ప్రత్యేక పూజలు

**పటాన్ చెరు,విశాలభారతి** సకల కోరికలు తీర్చే దైవం పెద్దమ్మ తల్లి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటి పరిధిలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి వార్షికోత్సవంలో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు, నిర్వాహకులు నీలంకు ఘన స్వాగతం పలికి సత్కరించారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఆలయాల నిర్మాణం తో పాటు వార్షికోత్సవాలు నిర్వహించడం వల్ల గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల్ ప్రజాపరిషత్ అధ్యక్షులు, దుండిగల్ మున్సిపాలిటీ సంఘం ప్రెసిడెంట్ చిన్నంగి వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ రవికుమార్, తలారి వెంకటేశ్, మహేష్, ఉప్పరి కృష్ణ,యాదగిరి, ఎంపీ మాణిక్యరావు, నారబోయిన శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్, బాబ్లు, ప్రవీణ్, ఉత్సవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు



### సమావేశం లో పాల్గొన్న నూతన కార్యవర్గం
## నూతన తెలంగాణ స్పెషల్ స్కూల్ యూనియన్ ఏర్పాటు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చందానగర్ లో తెలంగాణ స్పెషల్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలో ఉన్నటువంటి అన్ని స్పెషల్ స్కూల్ యాజమాన్యాలతో ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు తెలంగాణ స్పెషల్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా చలమల శ్రీనివాసులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గుమ్మడం శివసాగర్,ఉపాధ్యక్షులుగా దేవునిరి సుమన్, బండి నాగరాజు, కోశాధికారిగా గుండాల సాయికుమార్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బట్టి దేవేందర్, జాయింట్ సెక్రటరీగా దొండ ఉపేందర్, అత్తినారపు ఉమాదేవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా మద్దికర్ దీపిక యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బండారి సుబ్బలక్ష్మిని ఎన్నుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ స్పెషల్ స్కూల్ యూనియన్ అధ్యక్షులు చలమల శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్నటువంటి అన్ని స్పెషల్ స్కూల్ యాజమాన్యాలతో అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, అన్ని విధాల సహకరిస్తానని అన్నారు. ఎల్లప్పుడూ యూనియన్ తరపున సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది. అనంతరం పలువురు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



## మిరాకిల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

- హెల్త్ క్యాంప్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మేడిపల్లి, విశాలభారతి:** ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. మిరాకిల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కమలా నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగి ప్రాథమిక స్థాయిలో వైద్య పరీక్షలు, మెరుగైన వైద్యం తీసుకోవడం వలన అనేక రోగాల భారి నుండి తప్పించుకునే అవకాశం ఉంటుందన్నారు.ముఖ్యంగా మహిళలు తమ కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సేవలు అందించి, వారి ఆరోగ్యంను విస్మరిస్తున్నారని అన్నారు. ఇలాంటి హెల్త్ క్యాంపులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామల నర్సింహా, రమేష్, యాదగిరి మిరాకిల్ హాస్పిటల్ ప్రతినిధులు వరప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు.



## కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు అవార్డులు

- చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞశర్మ
- ఆకట్టుకున్న బిందు మాధవి, భావన కూచిపూడి నృత్యం

**కూకట్ పల్లి, విశాలభారతి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కూచిపూడి నృత్య కళా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఆదివారం అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. నగరంలోని బిర్లా భాస్కర ఆడిటోరియంలో కళాకర్ తెలుగు టీవీ, శివనంది అవార్డ్స్ 2025 ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నృత్య పోటీలలో హైదర్ నగర్ లోని రుహాని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన బిందు మాధవి, భావనల తోపాటు పలువురు చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కూచిపూడి నృత్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు దైవజ్ఞ శర్మ అవార్డులు ప్రధానం చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృతిక కళలను భావితరాలకు అందించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందన్నారు. చిన్న వయస్సులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన రుహనా కూచిపూడి నృత్య అకాడమీ బృందాన్ని ఆయన ఆశీర్వదించారు.



గురునాథం చెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్, ఎమ్మెల్యే గాంధీ

## చెరువులకు పూర్వ వైభవం తీసుకొస్తాం

- చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు
- గురునాథం చెరువు సుందరీకరణ
- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నియోజకవర్గంలోని చెరువులకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తున్నామని పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. అందులో భాగంగానే మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెక్సస్ సెలెక్ట్ మాల్ కంపెనీ, సిఎస్ఆర్ ఫండ్స్, సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చెరువు సుందరీకరణ పనులను చేపట్టినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు ఇలాగే కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలడో చెప్పడానికి ఇదొక చక్కటి శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కీలకమైన సహజ వనరులను పునరుద్ధీవింప చేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. నేటితో గురునాథం చెరువు దశాదిశ మారుతుందని ఎన్నో ఏళ్ల సమస్య నేటికీ శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారు. మురికి కోపం లాంటి చెరువు స్వచ్ఛమైన మంచినీళ్లు లాగా కీర్తించమని ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. అలాగే చెరువు చుట్టూ పటిష్టమైన కంచె, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం అలుగు మరమ్మత్తులు,చెరువు కట్ట బలుపేతం పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## రోబోటిక్స్ ఎక్సిబిషన్ లో రాణించిన ఓయూ మోడల్ స్కూల్ విద్యార్థులు

- అభినందించిన అధ్యాపకులు

**విశాలభారతి,ఓయూ:** ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు రోబోటిక్స్ ఎక్సిబిషన్ లో తమ ప్రతిభ చాటుకున్నారు. శనివారం ఉప్పల్ శిల్ప రామంలో శోహం అకాడమీ వారి ఆధ్వర్యంలో సైన్సు దినోత్సవం సందర్భంగా జరిగిన 4వ,యనివల్ రోబోటిక్స్ ఎక్స్ బిషన్ లో పాల్గొన్న ఓయూ మోడల్ హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ కనబరుస్తూ ప్రశంసలు పొందారు. ఈ విద్యార్థులు వాటర్ ఫాల్స్ వద్ద ప్రమాదాలు జరిగినప్పుడు అలారం వచ్చి ఇతరుల అప్రమత్తం చేసే ప్రాజెక్ట్ ను ప్రదర్శించారు. దీనిలో 230 స్కూల్ పాల్గొన్నగా , 60 స్కూల్స్ విద్యార్థులను ఉత్తమ ప్రదర్శన కింది ఎంపీక చేశారు. ఈ ప్రదర్శన లో సత్త చాటిన విద్యార్థులను స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు జ్యోతి శ్రీ, అధ్యాపకురాలు వై.శ్రీలత లు ఉత్తమ ప్రదర్శన కనపరిచిన 9వ, తరగతి విద్యార్థులు రాహుల్, వసంత రావు లను అభినందించారు.



## దళిత రైతులకు అసైన్డ్ భూముల పట్టాలు ఇవ్వాలి

- ఎన్నికల్లో ఇచ్చిన హామీని సిఎం నేరవేర్చాలి
- తరతరాలుగా భూమిని నమ్ముకున్న దళితులకు న్యాయం చేయాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య

**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 315వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఆనాడు ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూములను నమ్ముకుని బతుకుతున్న దళితులు తరతరాలుగా అసైన్డ్ భూముల పట్టాల కోసం ఎదురు చూస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దళిత రైతులకు పట్టాలని అందించి సర్వహక్కులు కల్పించాలని అన్నారు.అదేవిధంగా దళితుల అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని నత్తి మైసయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భూ సంరక్షణ సమితి అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య, బెక్కం శివ,యేసు రాజు ,శ్రీశైలం, సవరపు బయన్న,టిల్లు,పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
03.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## 'మహాలక్ష్మి'కి రూ.5,500 కోట్లు కావాలి..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**రానున్న రాష్ట్ర బడ్జెట్ లో ఆర్టీసీకి భారీ ఎత్తున నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి ఆ సంస్థ విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన రెండో రోజు నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అందించే 'మహాలక్ష్మి' పథకాన్ని ఆర్టీసీ అమలు చేస్తోంది. రద్దీ ఎక్కువైన నేపథ్యంలో ప్రయాణికులకు ఉపశమనం కలిగించేందుకు, డిమాండ్ ఉన్న రూట్లలో నడిపేందుకు కనీసం 1,500 కొత్త బస్సులు కొనుగోలు చేయాలన్నది ఆర్టీసీ లక్ష్యం. ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. దీంతోపాటు విద్యార్థులకు రాయితీ బస్‌పాస్‌లు, కొత్త బస్సుల కొనుగోలుకు అవసరమయ్యే నిధులను రాష్ట్ర ప్రభుత్వమే బడ్జెట్ లో కేటాయించాలని ఆర్టీసీ యాజమాన్యం కోరింది. **బడ్జెట్‌లో కేటాయించాలంటూ ఆర్టీసీ ఇచ్చిన మొత్తం ప్రతిపాదనల విలువ రూ.8,110 కోట్ల వరకు ఉంటుందని తెలుస్తోంది. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీకి సుమారు రూ.1,200 కోట్లు రావాల్సి ఉందని, ఆ డబ్బును బడ్జెట్‌లో కేటాయించాలని విజ్ఞప్తి చేసింది.**



# ప్రశ్నించినందుకేనా మల్లన్న సస్పెండ్

- **తీవ్రంగా ఖండిస్తున్నాం.**
- **సాయి తేజ**

**విశాలభారతి,ఓయూ:**

కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదవరి సాయి తేజ చెప్పారు.ఆదివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో సాయి మాట్లాడుతూ కులగణనపై కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించినందుకుగాను కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయమన్నందుకు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అడిగినందుకుగాను ఇలా చేసినట్లు సాయి ఆరోపించారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50% కేటాయించమన్నందుకు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంత చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు తీన్మార్ మల్లన్న సస్పెండ్ చేసి ఉంటే మా బీసీల తడాక్ ఏందో ఇప్పుడు చూపిద్దాం రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 50 శాతం అది పార్టీ పదవుల్లో కావచ్చు నామినేట్ పోస్టుల్లో కావచ్చు బీసీ ఐఏఎస్ లకు పోస్టులు కేటాయించే విషయంలో కావచ్చు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే విషయంలో ఇవి ఏవి చేయకున్నా కాంగ్రెస్ పార్టీ బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయం అన్నారు. ఇప్పుడు భర్తీ చేసే నాలుగు ఎమ్మెల్సీలు బీసీలకే కేటాయించాలని, క్యాబినెట్లో ఖాళీగా ఉన్న ఆరు మంత్రు పదవులు బీసీలకే కేటాయించాలని, మేమెంతో మాకంత మా వాటా మాకు ఇవ్వాల్సిందిగా కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు గంగాపురం కర్ణాకర్, కిరణ్, మహేష్, ప్రదీప్,సాయి. వేణు, ప్రకాష్ ,ఉదయ్,వెంకటేష్. జగన్ లు పాల్గొన్నారు.





# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు..

- **నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు, విశాలభారతి**

పేదల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం చిట్కుల్ గ్రామంలో నీలం మధు సహకారంతో ఓ ప్రైవేట్ టీవీ ఛానల్ మెడీ స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గ్రామాలలో సామాన్యులకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం కాలుష్యం, రసాయనాలతో పంటల్ని పండించడం, కలుషిత ఆహారం తీసుకోవడం, శరీరానికి తగిన వ్యాయామం లేకపోవడం వలన అనేక వ్యాధుల బెడద పెరిగిందన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా తమ రోగాన్ని తెలుసుకుంటే తగిన చికిత్స తీసుకోవడానికి ఆస్కారం దొరుకుతుందని, దీంతో వ్యాధి ప్రారంభంలోనే స్వల్ప కాలిక చికిత్సలతో నయం చేసుకోవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కోసం ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు తప్పనిసరిన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసిన ప్రైవేట్ టీవీ ఛానల్ మెడిస్టార్ హాస్పిటల్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడి స్టార్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కిరణ్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లత, డాక్టర్లు రాష్మిక, శివ మోహన్ రెడ్డి, సంతోష్, ప్రకాశ్, కాంగ్రెస్ నాయకులు పొట్టి నారాయణరెడ్డి, వి. నారాయణ రెడ్డి, చాకలి వెంకటేష్, వల్లేపు వెంకటేష్, సుంకరి బుజ్జి, గౌరీ శంకర్, అనిల్, శ్రీను, మెడికల్ క్యాంపు నిర్వాహకులు, డాక్టర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జయ పాఠశాలలో ఘనంగా జరిగిన సైన్స్ పెయిర్

**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జయ పాఠశాలలో ఆదివారం సైన్స్ పెయిర్ ను 'జయ సృష్టి 2025 పేరుతో ఘనంగా నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసిన డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్విసి33,37 నమూనాలు, నానోట్యూబ్ నమూనా ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్డ్ బైరిమోట్ మరియు ఫుడ్కోర్టు, స్పేసూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెడికల్ క్యాంప్ లో తల్లి దండ్రులు తమ పరీక్షలు చేయించుకొని తమ పిల్లల్ని డాక్టర్లుగా చూసి ఎంతో ఆనందించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘీక శాస్త్ర మరియు జీవశాస్త్రాలలోని విషయాల అనువర్తనాలను సులువుగా అర్థం అయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు. ఈ సైన్స్ పెయిర్ కు ముఖ్య అతిథులుగా సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్, సూర్యాపేట సెక్టోరియల్ అధికారి జనార్ధన్ పాల్గొన్నారు. సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని మండల విద్యాధికారి శ్రీనివాస్ గారు తెలిపారు. జయ సృష్టిని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను,శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించగలుగుతున్నామని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి అభినధించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# రాయల్ వీల్ కేర్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- **రాయల్ వీల్ కేర్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి**

**సూర్యాపేట,విశాలభారతి:**

అనుభవజ్ఞులైన నిర్వాహకులతో ఏర్పాటు చేసిన రాయల్ వీల్ కేర్ సేవలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త మార్కెట్ చౌరస్తాలో జాతీయ రహదారి 65 పై నూతనంగా ఏర్పాటుచేసిన రాయల్ వీల్ కేంద్రంను వారు ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో రోజురోజుకు కార్ల సంఖ్య పెరుగుతుందని కంప్యూటరైజ్డ్ తో అనుభవజ్ఞులైన నిర్వాహకులతో రాయల్ వీల్ కేర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాయల్ వీల్ కేర్ ప్రజల మన్ననలు పొంది నిర్వాహకులు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎండి హిరీష్, ఆదిల్ పాష, పటాన్ సైదా ఖాన్, రాజు, తిరుమలేష్,నబి ఖాన్ తదితరులు ఉన్నారు.



# కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ని కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే

**ఆర్మూర్,విశాలభారతి:**

హైదరబాద్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మరియు కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ను ఆదివారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లి లో నూతన విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయాలని గతంలో పంపిన ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని విమానాశ్రయ ఏర్పాటు వల్ల చుట్టూ పక్కల ప్రాంతాలు అభివృద్ధి తో పాటు తెలంగాణ విశ్వ విద్యాలయం,బాసర ట్రిపుల్ ఐటికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరడం జరిగింది.ఈ విమానాశ్రయ ఏర్పాటు వల్ల ఉత్తర తెలంగాణలో పారిశ్రామిక రంగం,ఉద్యోగ రంగం మరియు వ్యవసాయ రంగం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని వివరించడం జరిగింది.



5 కే రన్ లో పాల్గొన్న రవికుమార్ యాదవ్



5కే రన్ లో పాల్గొని మాట్లాడుతున్న గరికపాటి రామ్మోహన్ రావు.

# మాతృశ్రీ నగర్ 5కే రన్ అండ్ ఫన్

- **పాల్గొన్న మాజీ ఎంపీ గరికపాటి రామ్మోహనరావు,**
- **అసెంబ్లీ ఇన్చార్జి రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

క్రీడలు,శారీరక వ్యాయామంతో ఆరోగ్యం, ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటుందని మాజీ ఎంపీ గరికపాటి రామ్మోహన్ రావు పేర్కొన్నారు.మియాపూర్ లోని మాతృశ్రీ నగర్ లో నిర్వహించిన 5 కే రన్ అండ్ ఫన్ కార్యక్రమంలో జె.కే ఇన్ఫ్రా ఎలైట్ ఛైర్మెన్ పట్టాభిరాం ఆహ్వానం మేరకు గరికపాటి రామ్మోహనరావు తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని , ప్రతి ఒక్కరు రోజు ఒక గంట రన్నింగ్ లేదా వ్యాయామం చేయడానికి కేటాయించాలని సూచించారు.మనం ఎంత ఆరోగ్యంగా ఉంటే అంత చురుగ్గా ఉత్సాహంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమం గత 4 నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మాతృ శ్రీనగర్ కాలనీ వాసులకు వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగుల రాధాకృష్ణ యాదవ్,డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్,నాయకులు ప్రభాకర్ రావు, కోటేశ్వర రావు, గణేష్,వేణుగోపాల్ రెడ్డి,శ్రీను, విజయేందర్,కిరణ్, ప్రసాద్, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**భీమదేవరపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో గజ్జల రమేష్, చిటుకూరి అనిల్, బొల్లంపల్లి రాజు, మాడుగుల చింటూ, అరవింద్ గౌడ్, దిలీప్, డిజే రాజు, బొల్లంపల్లి రంజిత్, చిటుకూరి నితిన్, నిఖిల్, మహేష్, సందీప్, వేణు, స్వామి పాల్గొన్నారు.**

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## cinema updates





## ‘రామాయణ’కు ఆస్కార్ కచ్చితంగా వస్తుంది..

నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ‘రామాయణ’గా ఇది రానుంది. తాజాగా ఈ సినిమా గురించి నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. హాలీవుడ్ చిత్రం ‘ఓపెన్ హైమర్’కు వచ్చినంత గుర్తింపు ఈ చిత్రానికి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు రామాయణం గొప్పతనం తెలియాలనే లక్ష్యంతోనే దీన్ని తెరకెక్కిస్తున్నట్లు చెప్పారు.‘రామాయణ’కు ఆస్కార్ వస్తుందా అనే ప్రశ్నకు నమిత్ స్పందిస్తూ.. “కచ్చితంగా వస్తుందనే నమ్మకం నాకు ఉంది. ఇందులో విజువల్స్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. అందుకే ఆస్కార్ సాధించగలదనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. నిజం చెప్పాలంటే ఇది పూర్తిగా మనపైనే ఆధారపడి ఉంది. మనం సినిమాను ఏ స్థాయిలో ప్రచారం చేస్తామనేది ముఖ్యం. ప్రచారం చేయడం పెద్ద బాధ్యత. ఇటీవల ఓ అగ్రహీరో రామాయణం కథను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఆ చిత్రం తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. దాన్ని దృష్టిలో పెట్టుకొనే మేం మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇది సున్నితమైన కథ. ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా దీన్ని తెరకెక్కించాలి. ఈ అవకాశం మళ్లీ రాదు. అందుకే జాగ్రత్తగా రూపొందిస్తున్నాం” అని చెప్పారు. ‘రామాయణ’తో భారతీయ కథకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుతీసుకురావడమే తన లక్ష్యమని నమిత్ అన్నారు. “దేశం గర్వించేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ప్రపంచమంతా ఈ సినిమాను సెలబ్రేట్ చేసుకోవాలి. హాలీవుడ్ సినిమా ‘ఓపెన్ హైమర్’కు ఏ స్థాయిలో గుర్తింపువచ్చిందో తెలిసిందే. అలాంటి గుర్తింపే ఈ సినిమాకు కూడా రావాలి. ఈ సినిమా నిర్మాతల్లో ఒకరిగా ఉండడం నా అదృష్టం. మేం ఈ సినిమాతో చరిత్ర సృష్టించగలమనే నమ్మకం నాకు ఉంది” అని తెలిపారు.రాముడిగా రణ్‌బీర్ కపూర్ సీతగా సాయి పల్లవి కనిపించనున్నారు. రావణాసురుడి పాత్రలో యశ్ నటించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 2026కు, రెండోది 2027లో విడుదల కానుంది.



## ఓటీటీలోకి ‘తండేల్’

హీరోగా నటించిన రీసెంట్ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ ‘తండేల్’ . శ్రీకాకుళం జిల్లా డి. మత్స్యలేశం గ్రామానికి చెందిన పలువురు మత్స్యకారులు వేటకు వెళ్లి, పాకిస్థాన్ కోస్ట్ గార్డుకు చిక్కి రెండేళ్లు జైలు శిక్ష అనుభవించిన ఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. చందూ మొండేటి దర్శకుడు. సాయిపల్లవి కథానాయిక. ఫిబ్రవరి 7న విడుదలైన ఈచిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి నాగచైతన్య కెరీర్‌లోనే మంచి కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. ఇప్పడీ చిత్రం ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. మార్చి 7 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. ఈ విషయాన్ని సదరు ఓటీటీ సంస్థ ఎక్స్ వేదికగా తెలియజేసింది.కథేంటంటే: సముద్రంలోకి చేపల వేటకి వెళ్లిన తోటి మత్స్యకారులందరినీ ముందుకు నడిపించే నాయకుడి పేరే తండేల్. తన తండ్రి తండేల్ కావడంతో చిన్ననాటి నుంచే ఆయన దగ్గర్నుంచి నాయకుడు ఎలా ఉండాలో నేర్చుకుంటాడు రాజు (నాగచైతన్య). అలా పెద్దయ్యాక రాజు కూడా అందరి కష్టాల్ని విని వాళ్లకోసం నిలబడటంతో అందరూ అతడిని తండేల్‌గా ఎంచుకుంటారు. రాజుకి చిన్ననాటి స్నేహితురాలైన సత్య (సాయిపల్లవి) అంటే ప్రాణం. రాజు అంటే సత్యకి కూడా చెప్పలేనంత ప్రేమ. ఏడాదిలో తొమ్మిది నెలలు సముద్రంలో వేటతోనే గడిపే రాజు ఎప్పుడెప్పుడు తిరిగొస్తాడా? అని ఎదురు చూస్తూ గడుపుతుంటుంది. ఈసారి వేటకి వెళ్లొచ్చాక పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికొస్తారు. అలా సముద్రంలోకి వెళ్లాక తుపాను కల్లోలం సృష్టిస్తుంది. పాకిస్థాన్ జలాల్లోకి వెళ్లిన రాజు పడవని, అందులోని మత్స్యకారుల్ని అక్కడి అధికారులు బందీలుగా చేసి జైల్లో వేస్తారు. అప్పుడు రాజు కోసం సత్య ఏం చేసింది? సొంతూరు శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యలేశం నుంచి పాకిస్థాన్ సరిహద్దుల వరకూ వెళ్లిన ఆమె రాజుని, ఇతర మత్స్యకారుల్ని విడిపించిందా? రాజు, సత్య కలుసుకున్నారా? తదితర అంశాలతో ఈ సినిమా రూపొందింది.

## రేస్‌లో రకుల్?

‘మేరే హస్బెండ్ కీ బీవీ’ సినిమాతో ఈ ఏడాది ప్రేక్షకులను పలకరించిన కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్. ఇప్పుడామె బాలీవుడ్‌లో మరో చిత్రంలో నటించనున్నట్లు తెలుస్తోంది. కథానాయకుడు సైఫ్ అలీఖాన్ ప్రధాన పాత్రలో నటించనున్న ‘రేస్ 4’లో భాగం కానున్నట్లు సమాచారం. బాలీవుడ్‌లో ‘రేస్’ ఫ్రాంచైజీ చిత్రాలు మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మూడు భాగాలుగా విడుదలై సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకున్న ఈ ఫ్రాంచైజీల్లో నాలుగో భాగం రానుంది. దీన్ని రమేశ్ తౌరాని నిర్మించనున్నారు. ప్రస్తుతం శరవేగంగా స్క్రిప్ట్ పనులు పూర్తి చేసుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.